క్లుప్తంగా

నిరుపేదలకు అండగా కాంగ్రెస్



శ్రీరాంగిరిలో పర్యటిస్తున్న విజయభాయి

ఏన్కూరు: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయభాయి అన్నారు. మండలంలోని శ్రీరాంగిరిలో గురువారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముక్తి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరావు, స్వర్ణ ప్రహ్లాదరావు, నల్లమల శివకుమార్, గుగులోతు శోభన్‌నాయక్ పాల్గొన్నారు.

అవకాశం కల్పించాలి

కొణిజర్ల: వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే తప్పక విజయం సాధించి సోనియమ్మకు కానుకగా అందిస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాలకుర్తి నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన కొణిజర్లలో మాట్లాడుతూ.. ఖమ్మంలో కౌన్సిలర్‌గా ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేసిన అనుభవం తనకుందన్నారు. ఈ మేరకు తాను టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పీసీసీ నాయకులు అధిక శాతం మంది తనకు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కొద్ది రోజుల్లో వైరా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ కార్యకర్తలను కలుసుకుంటానన్నారు. ఈ సమావేశంలో భాస్కర్, సాయికిరణ్, సిద్దు, నరసింహారావు, జనార్దన్, అంజన్‌కుమార్, రత్తయ్య, విశ్వనాధం, భాస్కర్, కిరణ్ కాంగ్రెస్ వాణిజ్య విభాగం నాయకుడు వెంపటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లిలో ఆందోళన

పెనుబల్లి: అర్హులైన దళితులందరికీ దళితబంధు మంజూరు చేయాలని మండలంలోని టేకులపల్లి గ్రామ దళితులు గురువారం రాస్తారోకో చేశారు. కొత్తకారాయిగూడెం మాదిరిగా గ్రామంలోని అందరికీ యూనిట్లు మంజూరు చేయాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు.

కృష్ణాష్టమి వేడుకగా

శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం భక్తులు వైభవంగా జరుపుకున్నారు. ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేశారు. ట్రాక్టర్లలో శ్రీకృష్ణుడిని అలంకరించి ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు రాధా కృష్ణుల వేషధారణలో అలరించారు.

\- సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: ఉట్టికొడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



తల్లాడ: కృష్ణ మందిరంలో ప్రత్యేక అలంకరణలో సంతాన వేణుగోపాల స్వామి



వైరారూరల్: స్టేజీ సిరిపురం అంగన్‌వాడీ కేంద్రంలో గోపికలు, కృష్ణుడి వేషధారణలో చిన్నారులు



సత్తుపల్లిరూరల్: గంగారం శ్రీరాధాకృష్ణ ఆలయంలో పూజలు చేస్తున్న డాక్టర్ మట్టా రాగమయి



తల్లాడ శివాలయంలో..



చింతకాని: ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



కారేపల్లి: బీసీకాలనీలో..



కల్లూరు: శ్రీకృష్ణుని వేషధారణలో జోయిత



చింతకాని: మత్యేపల్లిలో.. చంద్రవర్ధన్

కేసులు నమోదు చేస్తాం



మాట్లాడుతున్న సీఐ వసంత్‌కుమార్

ఎర్రుపాలెం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో సమస్యలు, అలర్లు సృష్టించే వారిపై రౌడీషీట్ కేసులు నమోదు చేస్తామని మధిర సీఐ జె.వసంత్‌కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అయ్యవారిగూడెం, భీమవరం, ఎర్రుపాలెం తదితర గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, పలు కేసుల్లోని నిందితులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని భీమవరం, అయ్యవారిగూడెం గ్రామాలతో పాటు కొన్ని గ్రామాలను సమస్యాత్మక గ్రామాలు గుర్తించామన్నారు. 1970 సంవత్సరం నుంచి అయ్యవారిగూడెం గ్రామంలో అధికంగా కేసులు నమోదు అవుతున్నట్లు పోలీస్ రికార్డుల్లో ఉన్నాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేలా పోలీస్‌శాఖకు సహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజ సేవ చేయాలి



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సయ్యద్ షౌకత్అలీ

సత్తుపల్లిరూరల్: ఉపాధ్యాయులు విద్యాబోధనతో పాటు సమాజ సేవ చేయాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్అలీ అన్నారు. గురువారం సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు చిత్తలూరి ప్రసాద్, కంభంపాటి వెంకటేష్‌ల అభినందన కార్యక్రమం జరిగింది. సృజన సాహితీ సమాఖ్య ఆధ్వర్యంలో పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ, కూసుమంచి ఎస్సై కృష్ణప్రసాద్ మాట్లాడారు. జిల్లా అవార్డు గ్రహీతలు పాఠశాలకు ఎనలేని కృషి చేస్తూ.. సమాజ సేవలో పాల్గొంటున్నారని తెలిపారు. అవార్డు గ్రహీతలను పూలమాలలు, శాలువాలతో సృజన సాహితీ సమాఖ్య సత్కరించి వారి సేవలను అభినందించారు. సృజన బాధ్యులు వాసు, రామకృష్ణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.మధుసూదన్‌రాజు, విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం సత్యనారాయణ, అవినాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రామయ్య

సత్తుపల్లిటౌన్: ఈ నెల 10వ తేదీన ఇల్లెందులో జరిగే ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.రామయ్య, ఎ.వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం సత్తుపల్లిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బొగ్గు పరిశ్రమ యాజమాన్యాలకు, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతన ఒప్పందం జరిగిందని దానిని సింగరేణిలో ఇంతవరకు అమలు చేయటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. 11వ వేతన ఒప్పందాన్ని బొగ్గు పరిశ్రమలోని కాంట్రాక్టు కార్మికులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పుల్లయ్య, శరత్, కార్మికులు పాల్గొన్నారు.

పద్య పఠన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



వశిష్ట వరుణ్

మధిర: శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా సుమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మధిర పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన భాగవత పద్య పఠన పోటీల్లో నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. సీనియర్స్ విభాగంలో వశిష్ట వరుణ్ ప్రథమ బహుమతి, అరవింద్ ద్వితీయ బహుమతి, స్నేహశ్రీ తృతీయ బహుమతి సాధించారు. జూనియర్స్ విభాగంలో ఎస్‌కే ఆసిఫా ప్రథమ బహుమతి, కిరణ్మయి తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ బోనగిరి నారాయణరావు, వనజ, పుల్లాచారి, సుధాకర్ తదితరులు అభినందించారు.

రాహుల్‌ను ప్రధాని చేయడమే లక్ష్యం

కాంగ్రెస్ జోడో వార్షికోత్సవ సంబరాలు



వైరా: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మధిర: పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న కోటూరి మానవతారాయ్, నాయకులు



పెనుబల్లి : వీయంబంజర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కొండూరు సుధాకర్, కాంగ్రెస్ నాయకులు

వైరా: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ప్రతీ కార్యకర్త లక్ష్యమని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామ్మూర్తి నాయక్ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తైన సందర్భంగా వైరాలో సంఘీభావంగా కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరాలో అంబేద్కర్, వైఎస్‌రాజశేఖరరెడ్డి, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైరా క్రాస్ రోడ్డులో నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కట్ల సంతోష్, ఉప్పెర్ల ఆనంద ప్రసాద్, నాగరాజు, నాగేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గంలో..

మధిర/బోనకల్/ఎర్రుపాలెం: జోడో యాత్ర ఏడాది పూర్తైన సందర్భంగా మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు, రాయపట్నం సెంటర్ మీదుగా అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. అదే విధంగా బోనకల్ మండలంలో రావినూతల ఇందిరాగాంధీ విగ్రహం నుంచి బోనకల్ అంబేడ్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎర్రుపాలెం మండలకేంద్రంలో రింగ్ సెంటర్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్, గాంధీ విగ్రహాలకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, పీసీసీ సభ్యుడు పైడిపల్లి కిషోర్‌కుమార్, ఎర్రుపాలెం కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమాలల్లో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, అద్దంకి రవికుమార్, చిలువేరు బుచ్చిరామయ్య, బాణావత్ వెంకటరమణ నాయక్, ఆదూరి శ్రీనివాస్, షేక్ జహంగీర్, పారుపల్లి విజయ్ కుమార్, టీవీ రెడ్డి, కోట వెంకటకృష్ణ, మోదుగు బాబు, కోట డేవిడ్, బండారు నరసింహారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మోచర్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గాలి దుర్గారావు, కర్నాటి కోటి, ఉమ్మినేని రమేష్, పిల్లలమర్రి నాగేశ్వరావు, జెడ్పీటీసీ మోదుగు సుదీర్‌బాబు, సర్పంచ్‌లు సైదానాయక్, చిలకా వెంకటేశ్వర్లు, దారెల్లి నర్సమ్మ, ఎర్రంశెట్టి సుబ్బారావు, ఉమ్మినేని బాబు, యంగల దయామణి, పీసీసీ సభ్య ప్రతాప్ రెడ్డి, నాయకులు నర్సింహారావు, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, షేక్ ఇస్మాయిల్, అనుమోలు కృష్ణారావు, లక్కిరెడ్డి నర్సిరెడ్డి, యరమల వెంకటరెడ్డి, దేవరకొండ శ్రీను, గూడేటి బాబురావు, కంచర్ల వెంకట నర్సయ్య పాల్గొన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో..

సత్తుపల్లి/తల్లాడ/కల్లూరు/పెనుబల్లి: టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో గురువారం సత్తుపల్లి పట్టణంలో మానవతారాయ్ క్యాంప్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం, బాలాజీ టాకీస్‌నుంచి బోసు బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు జెండా ఊపి ప్రారంభించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయిలు సత్తుపల్లిలోని రింగ్‌సెంటర్‌వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా, రాజీవ్‌గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాకు సీటు ఇస్తే కాంగ్రెస్ పార్టీని గెలిపించి కానుకగా ఇస్తామన్నారు. అదే విధంగా తల్లాడ మండలంలోని కల్లూరురోడ్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కల్లూరు మండలంలోని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కల్లూరులో నాయకులు జోడోయాత్ర చేపట్టారు. పెనుబల్లి మండలంలోని జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుంచి రింగ్ సెంటర్ మీదుగా నాలుగు వీధుల్లో పాదయాత్ర చేసి అంబేడ్కర్ విగ్రహానికి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాలల్లో ఐఎన్‌టీయూసీ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఐ.కృష్ణ, మండలపు శ్రీనివాస్‌రెడ్డి, మేడా విజయ్‌బాబు, ఫజల్, రెహమాన్‌బాబా, పసల ఏడుకొండలు, బచుచిన్న వెంకటేశ్వరరావు, యోహాన్, రాజు, సమ్మద్, ప్రసాదరావు, బాజీ, యాకూబ్, షఫీ, యూసఫ్ పఠాన్, చిన్న రంగయ్య, జానీపాషా, కృష్ణ, కృష్ణయ్య, రవీంద్ర, నాగేంద్రాచారి, దేవా ప్రియుడు, శ్రీను, ఖాదర్‌బాబా, పున్నమ్మ, సత్యావతి, సుందరమ్మ, అనీల్, వినోద్, కిరణ్, అవినాష్, కార్తీక్, చల్లారి వెంకటేశ్వరరావు, సున్నా రామకృష్ణ, చెన్నారావు, కమల్‌పాషా, యూనిస్, అప్పారావు, మురళీరెడ్డి, సందీప్, సత్తుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, నాయకులు కిరణ్, కృష్ణారావు, అంజయ్య, వెంకటేశ్వర్లు, రాఘవ, వీరభద్రం, శ్రీనివాసరావు, నాగిరెడ్డి, జోషఫ్, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కొండూరు కిరణ్‌కుమార్, ఎంపీటీసీ మాదిరాజు లక్ష్మణరావు, నాయకులు భాస్కర్‌రావు, పుల్లారావు, కృష్ణ, కృష్ణారెడ్డి, చోటో, కృష్ణ, శ్రీను, వీరయ్య, నరేందర్, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాస రెడ్డి, వంగా దామోదర్, రాధాకృష్ణ, నవజీవన్, మాధవరెడ్డి, ఉమామహేశ్వరరావు, నరసింహారావు, అశోక్, ముత్తారెడ్డి, అప్పారావు, కోటేశ్వరరావు, కిరణ్, వెంకటేశ్వరరావు, రాజా, నరేష్, సతీష్, అబ్బాస్, మిద్దెస్వామి కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాస రెడ్డి, వంగా దామోదర్, రాధాకృష్ణ, నవజీవన్, మాధవరెడ్డి, ఉమామహేశ్వరరావు, నరసింహారావు, అశోక్, ముత్తారెడ్డి, అప్పారావు, కోటేశ్వరరావు, కిరణ్, వెంకటేశ్వరరావు, రాజా, నరేష్, సతీష్, అబ్బాస్, మిద్దెస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

బోనకల్: పౌష్టికాహారం తీసుకోవడం వల్లే బాలింతలు, గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రమాదేవి, సుజాత అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోషణ మాసోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్‌కు పునాదిలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్‌లు, ఆషాలు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల్లో సాయిబాబా ఆలయాల్లో గురువారం బాబా విగ్రహాలకు శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా అర్చకులు పూజలు చేశారు. సాయినాదుడికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు బాబాని దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఎర్రుపాలెం గ్రామానికి చెందిన కొనపర్తి కృష్ణమాచారి-కుమారి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి, తదితరులు ఉన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని గుడిపాడు కాలనీకి చెందిన చిలకమ్మ భర్త ఐదేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇద్దరు పిల్లలతో కుటుంబ బాధ్యతను మోస్తున్న ఆమె అనారోగ్యంతో మంచానపడింది. ఈమె పరిస్థితిని తెలుసుకున్న సత్తుపల్లి సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ కొనకళ్ల సుధారాణి అండగా నిలిచారు. గురువారం చిలకమ్మ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 25 కేజీల బియ్యం, పిల్లలకు పుస్తకాలు అందించారు. ట్రస్ట్ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.




పిల్లలకు పుస్తకాలు, సరుకులు అందజేస్తున్న సుధారాణి

కలిసిరాని ఖరీఫ్

- అనుకూలించని ప్రకృతి
- అందని సాగర్ నీరు
- ఎండిపోతున్న వరి పొలాలు
- ఆందోళనలో అన్నదాతలు



వీఎన్ తండా సమీపంలో ఎండిపోతున్న వరిపొలం



అడుగంటుతున్న చెరువులు



వాచ్యానాయక్ తండా వద్ద పొలంలో మేకలను మేపుతున్న రైతులు

కల్లూరు: వర్షాలతో పాటుగా వ్యవసాయ బోర్లు, వాగులు ఆధారంగా ఈ పాటికి పచ్చని పంటలతో ఉండాల్సిన చోట బీడు భూములు దర్శనమిస్తున్నాయి. మండలంలో ఖరీఫ్‌లో సుమారు 10 వేల ఎకరాలల్లో.. కరివేద పద్ధతిలో రైతులు సాగు చేశారు. ఆగస్టు నెలలో 252.5 మి.మి ఉండాల్సిన వర్షాపాతం కేవలం 20.4 మి.మ మాత్రమే నమోదైంది.

అనుకూలించని వరుణుడు..

ప్రతి ఏటా జూన్ నుంచి ఖరీఫ్ మొదలవుతుంది. ఈ పాకి వర్షాల ముందుగానే పలకరించడంతో రైతులు మే నెలలోనే సాగుకు సన్నద్ధం చేశారు. జూన్ నెలలో సరిగా వర్షాలు పడకపోవడంతో చల్లిన విత్తనాలు మొలవక పోవడంతో తొలిదశలోనే రైతులు నష్టపోయారు.

\- మండలంలో రైతులు సాగర్ ఆయకట్టు కింద ప్రతి ఏటా రెండు పంటలు పండిస్తారు. ఈ సారి సాగర్ డ్యామ్‌లో విడుదలకు సరిపడా నీటి సామర్థ్యం లేకపోవడంతో రైతులు అయోమయ పరిస్థితి ఎదుర్కుంటున్నారు. సాగర్ ఆయకట్టు కింద, చెరువులు, కుంటల కింద మండలంలో 32 వేల ఎకరాలలో వరి పంట సాగవుతుంది. పంటలు ఎండిపోతున్న తరుణంలో బోర్ల కింద, వాగులో మోటారు వేసి, చెరువుల ద్వారా పంటలను రక్షించుకునే రైతులు ప్రయత్నం చేస్తున్నారు. వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రైతులు దుక్కులు, నాట్లు, కలుపు, ఎరువులు, ముందుకట్టలు కోసం పెట్టిన డబ్బంతా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పాట్లు పడుతున్నాం..



నేను నాకున్న 6 ఎకరాలతో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మొత్తం 8 ఎకరాలలో వరి సాగు చేశాను. సాగర్ నీరు రాక పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. పంటలను కాపాడుకోవడానికి వాగులో మోటార్ల పైపులతో పంటలను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నాం.

\- తాళ్లూరు బిక్షమయ్య, రైతు, జీడీబీపల్లి

అంతా భగవంతుడి దయ..



5 ఎకరాలలో వరి పంట నీరు లేక ఎండిపోతున్నాయి. సాగర్ నీరు రావంటున్నారు. అంతా ఆ భగవంతుడి దయ. మనం ఏమి చేయలేము. ఇప్పటికే ఎకరాలనికి రూ. 20 వేలు పెట్టుబడులు పెట్టా. సాగర్ జలాలు వచ్చేటట్లు లేవు. వర్షాలు పడితే బాగుంటుంది.

\- బానోత్ బాల్య, రైతు, వాచ్యానాయక్ తండా